


# నవభూమి



## తెలంగాణ
అనుబంధం

18 అక్టోబర్,2024 శుక్రవారం పేజీలు:7


www.epaper.navabhoomi.in


# యథేచ్ఛగా కబ్జా!

- గాజుల రామారంలో రూ.150 కోట్ల విలువ చేసే క్యారీ కబ్జా
- ప్రభుత్వ అక్రమ వెంచర్, ఓలేక్స్ అమ్మకాలు.
- 447 ప్లాట్స్ చేసి, అమాయకులకు అమ్మేసి, కోట్లు కాజేశాడు
- క్వారిలో వెంచర్ చేసిన ఘనుడు మాసూద్: బీజేపీ నేత ఆరోపణ
- ఎమ్మెల్యే అనుచరులు 9వందల ఎకరాలు కబ్జాచేసి,పేద ప్రజలకు అంటగట్టారు: బిజెపి నాయకులు ఆకుల సతీష్
- సర్వే నెంబర్:307లో ప్రభుత్వం మాయం చేసిన బిఆర్ఎస్ ఘనులు
- మొద్దు నిద్రలో రెవెన్యూ అధికారులు - జిల్లా అధికారులు
- గాజులు రామాపురంలో ప్రభుత్వ భూముల మాయా జాలం
- కోట్లు గడించిన బిఆర్ఎస్ నాయకులు- భూబకాసురులు

**ఎన్.ఎల్లారెడ్డి/కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17:(నవ భూమి (ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో సర్వేనెంబర్307, బాలయ్య కాలనీ గాజుల రామారం పరిధిలోని ఆనుకొని బిఆర్ ఎస్ ఎమ్మెల్యే వివేక్ అనుచరుడు మసూద్ 16 ఎకరాల 150 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి క్వారీ ఆక్రమించుకొని, మట్టితో నింపుకొని, రెవెన్యూ మున్సిపల్ అనుమతులు లేకుండా 477 ప్లాట్లుగా చేసి, లక్షలాది రూపాయలకు పేద ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా బిపరోక్షంగా ఓలేక్స్ లో అమ్మకం చేసే ప్రయత్నలను ఆదిలోనే అరికట్టాలని కుత్బుల్లాపూర్ డిప్యూటీ ఎమ్మార్వోకి పూర్తి ఆధారంతో ఫిర్యాదు చేయడం జరిగింది. సర్వే నెంబర్ 307, గాజుల రామారం, బాలయ్య కాలనీ ఆనుకొని గతంలో ప్రభుత్వం మైనింగ్ కోసం లీజు ఇచ్చిన కొండ ప్రాంతాన్ని మట్టితో చదను చేసి, దీనికి సంబంధించి 16 ఎకరాల ప్రభుత్వ స్థలంఆక్రమించుకొని,477 ప్లాట్లతో వెంచర్ వేసుకుని కావలసిన పత్రాలు తయారు చేసుకుని, ప్లాట్లుగా చూపిస్తూ పేద ప్రజలకు అమ్మడానికి బిఆర్ఎస్ నేత ప్రయత్నాలు చేయ డమే కాకుండా, ఈ 16 ఎకరాల క్వారీ ప్రాంతాన్ని మట్టితో గత వారం రోజులుగా పూడ్చి వేస్తూ చదును చేస్తున్నారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్యే వివేకానంద అండదండలతో వారీ అనుచరులు దాదాపు 900 ఎకరాలు ప్రభుత్వ భూములు కుత్బుల్లాపూర్ పరిధిలో ఆక్రమించుకొని, అక్రమ లేఔట్ వేసి పేద ప్రజలకి అంటగట్టి ఇబ్బందులకు గురిచేసింది అందరికి తెలిసిందే. అదేవిధంగా ప్రస్తుతం సర్వే నెంబర్ 307 నందు ప్రభుత్వ భూమి 16 ఎకరాల ఆక్రమించుకొని, ఎలాంటి మున్సిపల్ -రెవెన్యూ అనుమతులు లేకుండా 477 ప్లాట్లుగా వేసుకొని, దానికి సంబంధించిన పత్రాలు లేఔట్ కాపీలు పేద ప్రజలకు చూపిస్తూ అమ్మడానికి ప్రయత్నం చేయడం వల్ల ప్రభుత్వ భూమి కొనుక్కున్న పేద ప్రజలు నష్టపోయే అవకాశం కలదు. అంతేకాకుండా ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం మరొకవైపు హైడ్రా వంటి సంస్థలు ప్రజాస్తులు కాపాడ్డానికి ప్రయత్నం చేస్తున్న తరుణంలో ఇలా ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని పేద ప్రజలకి అమ్మడం వల్ల కొనుక్కొని లక్షలాది రూపాయలు నష్టపోవడం కాకుండా, ప్రభుత్వ భూములు నిర్మాణాలు చేస్తే కేసులు నమోదు అవకాశం కలదు. ప్రభుత్వ భూమి 16 ఎకరాలు దాదాపు 150 కోట్ల విలువైన ఆస్తిని అక్రమ మార్గంలో కొట్టేసి, లేఔట్ చేసి పేద ప్రజలకి అమ్మకం కోసం ప్రయత్నం చేయడం కాకుండా ప్రభుత్వ స్థలాన్ని ఎలాంటి రెవెన్యూ అనుమతులు లేకుండా లేఔట్ పత్రాలను సృష్టించి ప్రభుత్వ భూమిలో వేస్ట్ మెటీరియల్ తో పూడ్చి వేస్తూ, ప్రజా ఆస్తిని కొల్లగొట్టడానికి ప్రయత్నం చేస్తున్న టిఆర్ఎస్ నాయకుడుపై వెంటనే చర్యలు తీసుకోని, ఎక్కడైతే వెంచర్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారో అక్కడ ప్రభుత్వ భూమిని పెద్ద బోర్డు ఏర్పాటు చేసి, ప్రభుత్వ స్థలానికి ఫెన్సింగ్ వేసి రక్షించాలని, ప్రజాస్తులు అక్రమ మార్గంలో కొన్న ప్రజలు నష్టపోకుండా ప్రచారం చేపట్టాలని,150 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడి ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, అరుణ్ రావు, చందు, బలరాం తదితరు పాల్గొన్నారు.

















## గ్రూప్ 1 మెయిన్ పరీక్షలు సక్రమంగా నిర్వహించాలి

- గ్రూప్ 1 మెయిన్ పరీక్షల నిర్వహణపై
- సచివాలయం నుండి సీఎస్ వీడియోకాన్ఫరెన్స్
- పరీక్షల నిర్వహణపై అధికారులకు సమావేశం







**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :**గ్రూప్ 1 మెయిన్ పరీక్షల నిర్వహణపై సచివాలయం నుండి చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. టి జి పి ఎస్ సి చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు తన కార్యాలయం నుండి, సెక్రటేరియట్ నుండి పాల్గొన్న డీజీపీ జితేందర్. టీజిపిఎస్సి కార్యదర్శి నవీన్ నీకోలస్. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు, అధికారులు కర్ణన్, ముషరాఫ్ అలీ పాల్గొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్సులో పాల్గొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి 17,762 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాల్లో గుర్తించబడిన 27 పరీక్షా కేంద్రాలలో నియమించబడిన ఛీఫ్ సూపరింటెండెంట్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, డిపార్ట్ మెంటల్ అధికారులు, డిస్ట్రిక్ట్ అధికారులు, రూట్ ఆఫీసర్లందరికిఈ నెల 15 న సమావేశం ఏర్పాటు చేసి వారు నిర్వహించాల్సిన విధుల పట్ల సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టరు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు కార్యాలయము నుండి అదనపు కలెక్టరు రాధికా గుప్తా, డిఆర్ఓ హరిప్రియ పాల్గొన్నారు.

# 23న సాయంత్రం తెలంగాణ కేబినెట్ సమావేశం

## కేబినెట్ సమావేశంలో పలు అంశాలపై చర్చ


**హైదరాబాద్-నవభూమిబ్యూరో:**ఈ నెల 23వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. రాష్ట్ర సచివాలయంలో సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. కేబినెట్ భేటీకి మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. కేబినెట్ భేటీలో పలు అంశాలపై చర్చించనున్నారు.ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు, హైడ్రా ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత, రెవెన్యూ చట్టం, మూసీ బాధితులకు న్యాయం చేసే అంశం, వరద నష్టం, రైతు భరోసాపై చర్చించే అవకాశముంది. అన్ని వివరాలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు అందాయి.

## సాయిబాబా ఆలయంలో అన్నప్రసాద వితరణ



**చొప్పదండి, అక్టోబర్ 17 (నవభూమి):** చొప్పదండి సాయిబాబా ఆలయంలో గురువారం పౌర్ణమి సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు అభిషేకం, 12 గంటలకు మధ్యాహ్న హారతి అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రతి పౌర్ణమి నాడు అన్న ప్రసాద కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ హనుమంత రెడ్డి, సభ్యులు దండే లింగన్న, దూస రాము, కటకం మహేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి



**చొప్పదండి, అక్టోబర్ 17(నవభూమి):** చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి నిర్వహించారు. చైర్ పర్సన్ నీరజ, కమిషనర్ నాగరాజు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదికావ్యం రామాయణాన్ని సంస్కృతంలో రచించినందున వాల్మీకి రామాయణంగా ప్రసిద్ధిగాంచిందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అక్షర అగ్ని కణం షోయబుల్లాఖాన్

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి** అమరుడు కలం వీరుడు.. అక్షర అగ్ని కణం జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ అన్ని టి యు డబ్ల్యూ జే 143 జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద షోయబుల్లాఖాన్ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా గుట్టయ్య మాట్లాడుతూ. అక్షరాన్ని అగ్ని కలంలా మార్చి రజాకర్ల రాక్షసత్వం పై నిజం నిర్భయంగా రాసిన జర్నలిస్టు ఖాన్ అన్నారు. 1948 ఆగస్టు 22న కాసిం రాజ్వీ గుండాలు షోయబుల్లాఖాన్ కాల్చి చంపారన్నారు.కలంతో వీరోచిత పోరాటం నిర్వహించిన ఘనత షోయబుల్లాఖాన్ దక్కుతుందని, నేటి జర్నలిస్టులు ఆయనను ఆదర్శంగా తీసుకొని నిజాన్ని నిర్భయంగా రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో 143 యూనియన్ జర్నలిస్ట్ నాయకులు యాకూబ్, రామకృష్ణారెడ్డి, లక్ష్మణ్, గౌస్ పాషా, కిరణ్ కుమార్, మనోహర్, సీతారాం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



### కోట్ల సాయిబాబా అనే వ్యక్తి యూత్ కాంగ్రెస్‌లో ఉన్నాడనే

# విషయం మాకు తెలియదు

- బిఆర్ఎస్ పత్రికలకి తప్పా కల్వకుర్తి నియోజకవర్గంలో ఎవరికీ తెలియదు
- విదేశాలలో ఉంటూ సోషల్ మీడియాలో రాజీనామాలు చేయడం విడ్డూరం
- కల్వకుర్తి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపోతే అనిల్ గౌడ్

**కల్వకుర్తి,అక్టోబర్ 17,(నవభూమిన్యూస్ కల్వకుర్తిప్రతినిధి):**-సోషల్ మీడియాలలో ఇవాళ బిఆర్ఎస్ వార్తాపత్రికలలో కల్వకుర్తి నియోజకవర్గానికి చెందినటువంటి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోట్ల సాయిబాబా అనే వ్యక్తి పార్టీ కి రాజీనామా చేసిండు అంటూ రాయడం నిజంగా విడ్డూరంగా ఉందని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాపోతూ అనిల్ గౌడ్ తెలిపారు.యువజన కాంగ్రెస్ లో మూడేళ్ల క్రితం కమిటీలో ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఏనాడు ,ఏ ఒక్క రోజు పార్టీ యొక్క ఏ కార్యక్రమంలో పాల్గొనని కోట్ల సాయిబాబా పార్టీలో ఉన్నాడనే విషయం కల్వకుర్తి నియోజకవర్గం లోని పార్టీ నాయకులకు ఎవరికి తెలియదు. ఆస్ట్రేలియాలో ఉండే కోట్ల సాయిబాబా సోషల్ మీడియాలలో పార్టీ కి రాజీనామా చేస్తున్నానని పెట్టడం దానిని కొన్ని వార్తాపత్రికలు రాయడం నిజంగా హాస్యాస్పదంగా ఉందని అనిల్ గౌడ్ తెలిపారు.యువజన కాంగ్రెస్ లో నియోజకవర్గంలో ఎంతోమంది కార్యకర్తలు ఆనాడు ప్రతిపక్షంలో ఉంటూ అనేక పోరాట కార్యక్రమాలు చేస్తూ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీని ముందుకు నడిపించారని అలాంటి చురుకైన ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్తవిలువ పార్టీకి తెలుసని,అలాంటి వారిని పార్టీ ఎప్పుడూ వదులుకోదని,ఇలాంటి వారిని పట్టించుకోదని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన 9 నెలల్లో ప్రజా పరిపాలన కొనసాగిస్తూ ముందుకు వెళుతుందని,కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన కాంగ్రెస్ నాయకులు ముందుండి తీసుకెళ్తామని అనిల్ గౌడ్ తెలిపారు.



### ఘనంగా కొమరం భీమ్

# 84వ వర్ధంతి వేడుకలు

- జెల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసులు ఐక్యం చేసి పోరాడిన మహనీయుడు
- కొమరం భీమ్ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే తరాల్ని ముందుకు నడపాలి
- ఇతరులు మన జాతిపై దాడి చేస్తే పార్టీలకు అతీతంగా ఏకమై ఎదుర్కోవాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్

**బయ్యారం నవభూమి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో ఆదివాసి కుల దొర పటేల్లు వీసం రాంమ్మూర్తి, వట్టం వెంకటేష్, మెస్సు సురేష్ ఆధ్వర్యంలో ఈ రోజు కొమరం భీమ్ 84 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ హాజరై కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భూక్య ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ కొమరం భీమ్ ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీకని, తెలంగాణా సాయుధ పోరాట స్ఫూర్తి ప్రదాత కొనియాడారు. అలాగే కొమరం భీమ్ జెల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసులు ఐక్యం చేసి పోరాటం చేసిన మహనీయుడని, నిజాం పరిపాలనలో ఆదివాసి ప్రజలపై మహిళలపై హత్యలు అత్యాచారాలు చేస్తున్న క్రమంలో ముందుండి పోరాడిన పోరాట యోధుడని, అలాంటి గొప్ప నాయకుడిని మనందరం స్ఫూర్తిగా తీసుకొని మన రాబోయే తరాలను ముందుకు నడపాలని, ఇతరులు మన జాతి పై కానీ, మనపై గాని దాడి చేస్తే పార్టీలకు అతీతంగా ఏకమై ఎదుర్కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రావూరి రామచంద్రయ్య,చాట్ల సంపత్, పూనం వెంకటేశ్వర్లు, కారు పోతుల రాంమ్మూర్తి, బొమ్మగంటి రాంబాబు, చల్ల సురేష్, బోడ సాయి, దాసరి వీరభద్రం, మెస్సు రామయ్య, పోలయిన నాగేశ్వరరావు, కొట్టం



వీరస్వామి, కుంజ వెంకటేష్,తాటి సారయ్య, వాసం,బాయ్యమ్మ, ఈసాల స్వరూప, గట్టు శీను, రామయ్య, పసుపులేటి సతీష్, పుల్లూరి బాలరాజు, ఈసం రాజు, పులసం రమేష్, దారం విరెంకుల్, ఇర్పు సాంబశివరావు,వట్టం సాంబశివరావు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## రుక్మాపూర్ ఆదర్శపాఠశాలలో అంతర్జాతీయ చేతుల శుభ్రత దినోత్సవం

**చొప్పదండి, అక్టోబర్ 17(నవభూమి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో గురువారం అంతర్జాతీయ చేతుల శుభ్రత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిసెఫ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కిషన్ స్వామి మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త నిర్వహణ చేతుల పరిశుభ్రత గురించి వివరించారు. చేతులు శుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు. ఎస్ బి ఎం కోఆర్డినేటర్ రమేష్, ఎంపీడీవో వేణుగోపాలరావు, మండల విద్యాధికారి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, పీఎం శ్రీ బృందం పాల్గొన్నారు.



## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి



**రామకృష్ణాపూర్ అక్టోబర్ 17 (నవభూమి)** క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయం లో గురువారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, కమిషనర్ మురళి కృష్ణ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ స్వామి, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు,రెవెన్యూ ఆఫీసర్ కె సతీష్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ గోండు వీరుడు కొమురం భీమ్ వర్ధంతి

### నివాళులర్పించిన ఆదివాసి నాయకపోడు జిల్లా కార్యదర్శి తైనేని మహేష్



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి అక్టోబర్ 17 ( నవభూమి):** భీమారం మండల కేంద్రంలో ఆదివాసి నాయకుడు సంఘం ఆదివాసీ నాయకపోడ్ సంఘం నాయకులు కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి నాయకపోడు హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా కార్యదర్శి తైనేని మహేష్ మాట్లాడుతూ తెలంగాణ గోండు వీరుడు కొమరం భీమ్ నిజాం నవాబు అన్యాయమైన పాలనపై పోరాడిన తెలంగాణ అమర వీరుడు కొమురం భీమ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి కృష్ణమూర్తి, మారినేని లచ్చయ్య, పల్ల బుచ్చయ్య , ఇరుమల్ల రాజేష్, పల్ల శ్రీలత మరియు సంఘం నాయకులు పాల్గొన్నారు.



### బోర్డు స్టాక్ స్ప్లిట్ కోసం నవంబర్ 07ను రికార్డ్ డేట్‌గా నిర్ణయించిన

# హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్

**హైదరాబాద్, 17 అక్టోబర్ (నవభూమి)** ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ మరియు కన్‌స్ట్రక్షన్ (ఇపిసి) కాంట్రాక్టు సేవలలో అగ్రగామిగా ఉన్న హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ (హెచ్‌ఎంపిఎల్) వాటాదారులచే ఆమోదించబడిన దాని స్టాక్ స్ప్లిట్‌ను నవంబర్ 07, 2024న 1:10కి నిర్ణయించినట్లు ప్రకటించింది. కంపెనీ ఏజీఎంలో రెండు వ్యాపారాల బలాలు మరియు సమ్మేళనాలను మిళితం చేసే ఉద్దేశ్యంతో కంపెనీ అంటే హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్‌తో 'స్వెర్ పోర్ట్ షిప్‌యార్డ్ ప్రైవేట్ లిమిటెడ్' విలీనానికి తమ బోర్డు "ఇన్-ప్రిన్సిపల్ ఆమోదం" ఇచ్చిందని కంపెనీ ముందుగా ప్రకటించింది. షేర్‌హోల్డర్లు, రుణదాతలు, స్టాక్ ఎక్స్ఛేంజ్, ఎన్సిఎల్టి, సెబి అన్ని ఇతర చట్టబద్ధమైన/ వర్తించే అధికారుల ఆమోదానికి లోబడి, వాటాదారులందరికీ మెరుగైన ఆసక్తి.ఇటీవల, కంపెనీ కిమీ నుండి భుజాలతో 2 లేన్‌లకు విస్తరించడం కోసం ములవాద్ ఎఫ్పి వద్ద వినియోగదారు రుసుము వసూలు చేసే ఏజెన్సీగా వ్యవహరించినందుకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా నుండి వర్క్ ఆర్డర్‌ను పొందినట్లు ప్రకటించింది. కర్ణాటక రాష్ట్రంలోని ఎన్ హెచ్ 218 బీజాపూర్ హుబ్లీ విభాగంలో 4.40 నుండి 56.00 వరకు. అవార్డు పొందిన ప్రాజెక్ట్ విలువ రూ.2.59 కోట్లు. బి . జి నుండి అందుకున్న మెస్సర్స్ హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్‌కు వర్క్ ఆర్డర్ లభించిందని కంపెనీ ఇంతకు ముందు నివేదించింది. షిర్కే కాన్స్. టెక్. ప్రై.లి. లిమిటెడ్. అవార్డు పొందిన ప్రాజెక్ట్ విలువ రూ. 30 కోట్లు. హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్. భారతదేశం యొక్క వేగంగా అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాల ప్రకృతి దృశ్యంలో ముందంజలో ఉంది, వ్యూహాత్మకంగా అధిక-నాణ్యత మరియు విశ్వసనీయమైన ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ మరియు కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) కాంట్రాక్టు సేవలను అందించడానికి అంకితమైన వ్యాపారాన్ని అభివృద్ధి చేయడంలో ముందుంది. దేశ నిర్మాణ ప్రక్రియలో పెరుగుతున్న డిమాండ్‌కు ప్రతిస్పందిస్తూ, హెచ్‌ఎంపిఎల్ పరిశ్రమలో కీలకమైన ఆటగాడిగా వేగంగా ఉద్భవించింది.

### ఈశ్వరి హెల్త్‌కేర్‌లో 51% వాటా కొనుగోలుకు సుదర్శన్ ఫార్మా

# ఇండస్ట్రీస్ లిమిటెడ్ బోర్డు ఆమోదం

**హైదరాబాద్, 17 అక్టోబర్ (నవభూమి):** కెమికల్ మరియు ఫార్మాస్యూటికల్ వ్యాపారంలో నిమగ్నమైన ప్రముఖ పేరు సుదర్శన్ ఫార్మా ఇండస్ట్రీస్ లిమిటెడ్, చెల్లించిన 51.00% ఈశ్వరి హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క 2,09,100 ఈక్విటీ-షేర్‌లను కొనుగోలు చేయడానికి బోర్డు ఆమోదించినట్లు ప్రకటించింది. కంపెనీ మూలధనాన్ని షేర్ చేయండి మరియు షేర్ కొనుగోలు ఒప్పందంలోకి ప్రవేశించండి. కొనుగోలు పూర్తయిన తర్వాత, ఈశ్వరి హెల్త్‌కేర్ కంపెనీకి అనుబంధ సంస్థ అవుతుంది.ఈశ్వరీ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ అనేది అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అత్యుత్తమ సేవలు, వినియోగదారు-స్నేహపూర్వక మరియు అత్యాధునిక హెల్త్‌కేర్ డిస్పోజబుల్స్ %ఽ% పరికరాలను పోటీ ధరలకు అందించడం ద్వారా ప్రపంచ మార్కెట్‌కు సేవలందించేందుకు అంకితమైన ప్రగతిశీల %ఽ% వినూత్న సంస్థ. వినూత్నత మరియు సృజనాత్మకత యొక్క స్ఫూర్తితో సాంకేతికతను ఉత్తమంగా ఉపయోగించడం ద్వారా, ఈశ్వరీ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ గ్లోబల్ కస్టమర్ల అవసరాలను మరింత సమర్థవంతంగా మరియు సమర్థవంతంగా తీర్చడానికి ప్రపంచ స్థాయి ఉత్పత్తులను అందిస్తుంది.ఇంతకుముందు, కంపెనీ ఈక్విటీ షేర్ల సబ్-డివిజన్ / స్ప్లిట్ కోసం ప్రతిపాదనను ఆమోదించినట్లు కంపెనీ ప్రకటించింది, అంటే 1 షేర్‌ను 10 షేర్లుగా సబ్ డివిజన్ చేసింది, వాటాదారుల ఆమోదం మరియు అవసరమైన ఇతర ఆమోదాలకు లోబడి ఉంటుంది.ఇతర విభిన్న ఉత్పత్తుల మధ్య. ఇటీవల, కంపెనీ ఒక కొత్త అనుబంధ సంస్థ "సుదర్శన్ మావెన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్"ను చేర్చింది. అనుబంధ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం అన్ని రకాల ఔషధాలు, ఆరోగ్య సంరక్షణ, ఆయుర్వేద మరియు ఆహార సప్లిమెంట్ ఉత్పత్తులను తయారు చేయడం, రూపొందించడం, ప్రాసెస్ చేయడం, అభివృద్ధి చేయడం, మెరుగుపరచడం, దిగుమతి చేయడం, ఎగుమతి చేయడం.

# మొరుమూరులో వైద్య శిబిరం ఏర్పాటు

**వాజేడు అక్టోబర్ 17 నవభూమి:-** మండల కేంద్రంలో మురుమూరు గ్రామపంచాయతీలో గురువారం మాతా శిశువు సంరక్షణ వైద్యాధికారి యోహిత ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.గర్భవతులు,బాలింతలకు మధుమేహం,రక్తపోటు,వంటి పరీక్షలు చేసి తగు మందులు ఇచ్చారు.పరీక్షించుకున్న వారిలో రక్తహీనత ఉన్న గర్భవతిని వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించారు. గర్భవతులను స్కానింగ్ కోసం ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు పలు గ్రామాల నుండి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్న వారి 46 మందిలో గర్భవతులు 5 బాలింతలు 3 క్షయ వ్యాధిగ్రస్తులు 5 మధుమేహం11,రక్తపోటు 23 వీరికి నెలసరి మందులు తప్పనిసరిగా వాడలని చెప్పి ఆశ కార్యకర్త ద్వారా ప్రతి నెల వారి ఇంటికి మందులు పంపుతామని వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి,స్టాఫ్ నర్స్ అనుష, ఏఎన్ఎం,సత్య నాగవేణి, ఆశా కార్యకర్తలు సరిత,అక్కమ్మ,రమణ,పద్మ,చిలకమ్మా, కళావతి, తదితరులు పాల్గొన్నారు.





# వికారాబాద్ జిల్లా కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామం

### శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్







**వికార్‌బాద్ అక్టోబర్ 17 నవభూమి జిల్లా ప్రతినిధి** వికారాబాద్ జిల్లాలో అడ్వాన్సు అడ్వాన్స్ టెక్నాలజీ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు బూమి పూజ చేసిన రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్.గురువారము పట్టణంలోని రాజీవ్ గృహ కల్ప ప్రాంతంలో అర్ధ ఎకరా భూమిలో సుమారు 5 కోట్ల వ్యయం అంచనాతో అడ్వాన్సు ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. భావన నిర్మాణం యొక్క ప్లాన్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , అదనపు కలెక్టర్ లింగ నాయక్, పరిగి ఎమెల్యే రామ్ మోహన్ రెడ్డి, ఆర్ డి ఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మి నారాయణ , ఐ టి ఐ ప్రిన్సిపాల్ నరేంద్ర బాబు, టి జి ఐ ఐ సి సిబంది తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్జెర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం తనిఖీ

### డిఎంహెచ్ఓ అల్లం అప్పయ్య

**వాజేడు అక్టోబర్ 17 నవభూమి:-** వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఏడ్చెర్లపల్లి గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రాన్ని డిఎంహెచ్ఓ అల్లం అప్పయ్య సందర్శించారు. కంటైనర్,హాజరు పట్టిక, మందుల నిల్వ గదిని,వైద్యం పొందిన వారి వివరాల పట్టికను పరిశీలించి సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు.



### గ్రంథాలయం పేరుప్రతిష్టలకు నిలయం

# మరింత అభివృద్ధి పరచి ముందుకు వెళ్లాలి

- తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి









**వికార్‌బాద్ అక్టోబర్ 17 నవభూమి జిల్లా ప్రతినిధి** జిల్లా గ్రంథాలయం పేరు ప్రతిష్టలకు నిలయమని, అట్టి పేరును కంటిన్యూ చేస్తూ ముందుకు వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.గురువారము అంబేద్కర్ భవనము లో నిర్వహించిన నూతన జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అయన రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిదిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఈరోజు ప్రమాణ స్వీకారం చేసిన యస్ రాజేష్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి గారి నిర్ణయం మేరకుగ్రంథాలయ చైర్మెన్ గా నియమించడం జరిగిందన్నారు. చాల గొప్ప వారు గ్రంథాలయ చైర్మెన్ లుగా పనిచేశారు. విద్యకు నిలయం వికారాబాద్ జిల్లా పెట్టింది పేరని, జిల్లా గ్రంథాలయ పేరు ప్రతిష్టలను కంటిన్యూ చేస్తూ ముందుకు వెళ్ళాలని, ముఖ్య మంత్రి గారి జిల్లా కు సంబంధించి నిధులు తీసుకురండి సహకార మందిస్తామన్నారు. నిరుద్యోగులకు ఎలాంటి నిరాశ కలుగకుండా వారికీ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అవుతున్న వారికి ఉపయోగపడే విధంగా అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఏర్పాటు చేయాలన్నారు. గ్రంథాలయ భవన నిర్మాణం కోసం భూమి ఎంత కావాలో ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా ను అభివృది పథం లో ముందుకు తీసుకెళ్లాలని, గ్రంథాలయ సేవలు అన్ని గ్రామాలకు తీసుకువెళ్ళే విధంగా పని చేయాల్సిందిగా కోరారు.తెలంగాణా రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వెనుకబడిన ప్రాంతం ప్రతి గ్రామం లో ప్రతి పేదవారి అందరికి గ్రంథాలయ సేవలు అందుబాటులో ఉండే విదంగా చూడాలన్నారు. తను లైబ్రరి లో చదివానని గత స్మృతులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మెన్ కు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ తను లైబ్రరి లో చదివానని, ప్రశాంత వాతావరణంలో అన్ని పుస్తకాలు చదివే వీలు ఉంటుందని, ఉన్నత స్తానం చేరుకోవచ్చని అన్నారు అందరు గ్రంథాలయ పుస్తకాలు చదవాలని, కొత్త పుస్తకాలు, కొత్త భావాలతో యువతకు సందేశమిచ్చే విధంగా ఏర్పాటు చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమం లో పరిగి, తాండూరు శాసనసభ్యులు టి రాంమోహన్ రెడ్డి, బి మనోహర్ రెడ్డి, వైశ్య ఫెడరేషన్ చైర్మన్ కల్వ సుజాత, అదనపు కల్కెక్టర్ లింగ నాయక్, మున్సిపల్ చైర్మన్ చిగుల్లపల్లి మంజుల రమేశ్, ఆర్ డి ఓ వసుచంద్ర ,స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

### శ్రీ వాల్మీకి మహర్షి ఆశయాలు సాధించడానికి

# ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

- శ్రీ వాల్మీకి మహర్షి ఉత్సాహ కమిటీ అధ్యక్షులు బోయ జగన్

**మోమిన్‌పేట అక్టోబర్ 17 నవభూమి జిల్లా ప్రతినిధి** శ్రీ వాల్మీకి మహర్షి ఆశయాలు సాధన కోసం ప్రతి ఒక్క బోయ కులస్తులందరూ ముందుకు వచ్చి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాల్మీకి మహర్షి ఉత్సాహ కమిటీ చైర్మన్ బోయ జగన్ పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని ఎన?తల గ్రామంలో బోయ ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ శంకర్ భారత్ మహారాజ్ ఆశ్రమంలో జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వహించిన శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలకు శ్రీ వాల్మీకి మహర్షి చిత్ర ఫటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగామాట్లాడుతూ.ఈ దినం జాతిని గుర్తుంచుకునే రోజు, ప్రపంచం ఉన్నంతవరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని,ఇతిహాసాల్లో మొదటిది రామాయణం, పెద్దది మహాభారతం. అలాంటి రామాయణాన్ని రచించింది ఒక బోయ కులానికి చెందిన చోరుడు అయిన వాల్మీకి. ఈయన ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా, కవులుగా మారారని అన్నారు. ఇతిహాసాలోని సారాంశాలను ఈ తరం పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠశాల కరికులంలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి గొప్ప వారి చరిత్రల గురించి తెలుసుకోవడం నేటి తరానికి మాకు వాల్మీకి ఆశయాలు చాలా అవసరమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జగన్ శ్రీనివాస్ వెంకటేశం శ్రీశైలం గ్రామస్తులు బోయ కులస్తులు శ్రీ వాల్మీకి మహర్షి వారసులు తదితరులు పాల్గొన్నారు.



# కల్వరాల గ్రామంలో ఘనంగా వాల్మీకి జయంతి

### వాల్మీకి మహర్షి కొందరివాడు కాదు అందరివాడు: జిల్లా పర్యాటక అధికారి నరసింహ, వెంకట రాజయ్య



**వీపనగండ్ల అక్టోబర్ 18 నవభూమి** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో వాల్మీకి జయంతి జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట రాజయ్య, సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వాల్మీకి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, గతంలో ఉన్న ప్రభుత్వం బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని అధికారంలోకి వచ్చారని తెలిపారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత బోయ కులస్తులను విస్మరించిందని అందుకే గత అసెంబ్లీ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పడం జరిగిందని అన్నారు.ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా కృషి చేయాలని వారు ప్రభుత్వ విజ్ఞప్తి చేశారు. వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని తెలిపారు. జీవితంలో ఒడిదుడుకులను చవిచూసిన వాల్మీకి ఇతిహాస గ్రంథమైన రామాయణం వ్రాసి అందరికీ ఆదర్శప్రాయుడయ్యాడని తెలిపారు. అలాగే మహిళలు యువతి చిన్నారులు బొడ్డెమ్మలతో కోలాటాలతో ర్యాలీలో భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ భాస్కర్ సాయిరాం తిరుపతయ్య రామచంద్రయ్య వాల్మీకి బృందం సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు యువతి యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామాల్లో అభివృద్ధి పనులపై అధికారుల సమీక్ష

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి అక్టోబర్ 17 (నవభూమి):** జైపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయితీ కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఎంపిడిఓ జి.సత్యనారాయణ , ఎంపీఓ శ్రీపతి బాపూ రావు పాల్గొన్న ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ కంపోస్టు తయారీ కొనసాగించాలని,ఎల్ఆర్ఎస్ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని,నూటికి నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని సూచించారు.





### ఘనంగా వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న

# బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు

- బిజెపి పార్టీ కొల్లాపూర్ ఇంచార్జి ఎల్లేని సుధాకర్ రావు







**వీపనగండ్ల అక్టోబర్ 18 నవభూమి** వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కల్వరల గ్రామంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి సభ్యులతో కలిసి వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలవేసి నియోజకవర్గం మండల వాల్మీకి సోదరులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు ఎల్లెని సుధాకర్ రావు, బిజెపి యువ నాయకులు ధారాసింగ్ ,ఈ సందర్భంగా కొల్లాపూర్ నియోజక వర్గం ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు మాట్లాడుతూ,, కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు జిల్లా ప్రజలకు మండల ప్రజలకు వాల్మీకి మహర్షి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వాల్మీకి మహర్షి జయంతిని ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని పక్క రాష్ట్రాల్లో అధికారికంగా నిర్వహిస్తున్నారని అలాగే మన రాష్ట్రంలో కూడా వాల్మీకి మహర్షి జయంతిని అధికారికంగా జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు దారాసింగు మాట్లాడుతూ,, ఆదికవి మహర్షి వాల్మీకి గొప్ప రామాయణం రచించి దేశంలో గర్వించేదగ్గ రామాయణం రాశారని రాసిన రామాయణంలో బోయ కులానికి చెందిన వాల్మీకి మహర్షి అని ఆ కులంలో పుట్టినా ఆయన గర్వించదగ్గ విషయమని అన్నారు. ఇంత గొప్పగా రామాయణం రాసిన అతను రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి నాయకులు చిన్నంబావి మండల అధ్యక్షుడు జగ్గారెడ్డి శ్రీధర్ రెడ్డి, గోపి నాయుడు, శివ, వాల్మీకి మహర్షి కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్దే నా లక్ష్యం..

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

- తప్పు చేయను తలవంచను..ప్రజాపాలనే నా లక్ష్యం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని బురద చల్లుతున్నారు
- ఇందిరమ్మ రాజ్యమే మా లక్ష్యం:ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం



**కల్వకుర్తి,అక్టోబర్ 17,(నవభూమిన్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):–** నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యం అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అప్పులు చేసింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజలు బాగుండాలని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది.సీఎం ఈ ప్రాంత వాసి కాబట్టి మరెన్నో అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు. గురువారం కల్వకుర్తిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి మాట్లాడుతూ, కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తున్నానని, తనపై లేనిపోని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారనిఎమ్మెల్యే కాశిరెడ్డి తెలిపారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కేయ్ ప్రజలను మభ్యపెట్టి వారికి ఎలాంటి అభివృద్ధి చేయలేదని తెలిపారు. లక్షల కోట్లు అప్పుచేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఎడారిగా మార్చాలని పేర్కొన్నారు.గురుకుల పాఠశాలలో నిర్మాణాల కోసమే తాము స్థలాలు వెతుకుతున్నామని, స్థలాలు చూసి ముఖ్యమంత్రి కి నివేదిక అందించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, తెలంగాణ రాష్ట్రంలో ఇందిరామ రాజ్యం నడుస్తుందని తెలిపారు.ఇంద్రమ్మ ఇళ్లను అర్హులైన ప్రతి ఒక్కరికి ఇస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత రహదారుల నిర్మాణం,మరమ్మతులకు మొత్తంగా 402 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి.ఇందులో రహదారి నిర్మాణానికి 189 కోట్లు. కల్వకుర్తి మాదారం– కడ్తాల్ రహదారి కి కల్వకుర్తి లో రెండు లైన్ల నుండి నాలుగు లైన్ల విస్తరణ కొరకు 30 కోట్లు, వెల్దండ నుండి సిరసనగండ్ల వరకు సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ విస్తరణ కొరకు 40 కోట్లు,జూపల్లి నుండి వంగూర్ గేటు వరకు రోడ్డు నిర్మాణం కోసం 9 కోట్లు,కోనాపురం నుండి మాడుగుల రహదారికి సింగిల్ లైన్ నుండి డబల్ లైన్ విస్తరణ కొరకు 45 కోట్లు,దేవరకొండ నుంచి మాడుగుల రహదారికి 30 కోట్లు,తలకొండపల్లి నుంచి కోట్ల చౌరస్తా వరకు రోడ్డు విస్తరణకి 35 కోట్లు,అదే విధంగా సిసి రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ కోసం మరో 15 కోట్లు,కల్వకుర్తి నియోజకవర్గానికి మంజూరు కావడం జరిగింది.భారీ మొత్తంలో నిధులు మంజూరు కావడంతో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.రెవెన్యూ శాఖ మంత్రి కొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి అభివృద్ధి కోసం నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి పట్టణంలో పలు కాలనీలలో ఐదు శంకుస్థాపనలు చేయడం జరిగిందని,వాటిలో రెండు చోట్ల ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.కల్వకుర్తి నియోజకవర్గంఅభివృద్ధిలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని,తాను కల్వకుర్తి అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిఅన్నారు.తనని విమర్శించే వారికి నియోజకవర్గ అభివృద్ధితోనే సమాధానం చెప్తానని తెలిపారు.కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు.ఈ సమావేశంలో పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్,కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,వెల్దండ మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,పుట్ బాల్ అసోసియేషన్ రాష్ట్రఉపాధ్యక్షుడుశ్రీకాంత్ రెడ్డి, వెల్దండ కాంగ్రెస్ నాయకులు మోతిలాల్ నాయక్,తలకొండపల్లి మండల అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి,సంతు యాదవ్,కల్వకుర్తి

## నూతన వధూవరులను కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు





**వీపనగండ్ల, అక్టోబర్ 18 నవభూమి** వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ సంగనముని టైలర్ రాముడు దంపతుల ఆహ్వానం మేరకు ఉమేష్ కుమార్ భార్గవి ల వివాహానికి బండారు రాజేందర్ గౌడ్ దంపతుల ఆహ్వాన మేరకు సందీప్ గౌడ్ మన్విత గార్ల వివాహ వేడుకలు గురువారం హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకలో ఉమ్మడి మహబూబ్ నగర జిల్లా డి సి సి చైర్మన్ మావిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇంద్రకంటి వెంకటేష్, మాజీ సర్పంచ్ ఆర్ మౌలాలి, మాజీ ఎంపిటిసి ధనుంజయుడు,మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్, చిన్నారెడ్డి,రామ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాధికారత తోనే ఎస్సీల అభివృద్ధి

### ఎస్సీ ల అభ్యున్నతికి పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం

**కల్వకుర్తి,అక్టోబర్ 17,(నవభూమి ప్రతినిధి):**–ఆర్థిక సాధికారత తోనే ఎస్సీ ల అభివృద్ధి జరుగుతుందని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిప్రితం పేర్కొన్నారు.గురువారం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను నాగర్ కర్నూల్ జిల్లా మిక్కి కమిటీ ఆధ్వర్యంలో కలిశారు.ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రిత%శీ% మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ సంక్షేమానికి అభివృద్ధికి పాటుపాడుతుందని ఆయన పేర్కొన్నారు.గత పాలనలో ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు.యువత ప్రభుత్వాలపై ఆధారపడకుండా పారిశ్రామిక రంగంలో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఎస్సీ యువత వృద్ధి లోకి రావాలని అన్నారు.యువతను పారిశ్రామిక వేత్తలను తయారు చేయడానికి మిక్కి చేస్తున్న కృషి అభినందనీయం ప్రితం పేర్కొన్నారు.మాదిగల వ్యాపార వేత్తలను తయారు చేయడమే మిక్కి లక్ష్యం...మిక్కి రాష్ట అధ్యక్షులు విప్లవ్ చంద్ర గాంధీ తరతరాలు సామాజిక ఆర్థిక రంగాల్లో వెనుకబడి ఉన్న మాదిగ యువతను వ్యాపారవేత్తలుగా తయారుచేయడమే మిక్కి లక్ష్యమని మిక్కీరాష్ట్ర అధ్యక్షులు విప్లవ చంద్ర గాంధీ,ప్రధాన కార్యదర్శి బుడుమా ఉమాపతి పేర్కొన్నారు.ప్రభుత్వాలు కల్పిస్తున్న రైతులను ఉపయోగించుకొని యువత తమ లక్ష్యసాధన వైపు అడిగిడాలని వారన్నారు కార్యక్రమంలో నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు దుబ్బ నగేష్, మిక్కీ రాష్ట్ర కమిటీ సభ్యులు,జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు



### జిల్లాలో ఇప్పటివరకు రూ .849 కోట్ల రూపాయలు 98245 మంది

# రైతుల బ్యాంకు ఖాతాలో జమ

- ◆ దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి
- ◆ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి
- ◆ కొనుగోలు కేంద్రాలలో రైతులకు టార్పలిన్‌లు అందుబాటులో ఉంచాలి
- ◆ రైతు రుణమాఫీ వేగవంతంగా అమలు చేయాలి







**సంగారెడ్డ్ బ్యూరో నవభూమి:** జిల్లాలో ఇప్పటివరకు రూ .849 కోట్ల రూపాయలు 98 245 మంది రైతుల బ్యాంకు ఖాతాలో రుణమాఫీ కింద జమ చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తో కలిసి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, రుణమాఫీ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రుణమాఫీ పథకం ను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకారులతో రుణమాఫీ పై తరచూ సమీక్షలు జరిపి అర్హులైన రైతులందరికీ రుణమాఫీ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో వరి పంటను రెండు పంటలుగా సాగు చేయడం వల్ల భూసారం దెబ్బతింటున్నదని యాసంగిలో పంట మార్పిడి పై రైతులకు అవగాహన కల్పించి భూసారం పెంపొందించేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రెండు పంటలు వరి పండించడం వల్ల భూసారం తగ్గి పంట దిగుబడులు రాక రైతులు నష్టపోతున్నారని ఈ విషయంలో రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. రుణ మాఫీ ఇంకా మిగిలిన రైతులకు ప్రభుత్వం ఆదేశాల మేరకు రుణమాఫీ అందేలా చర్యలు తీసుకొని ఉన్నట్లు అధికారులు మంత్రికి వివరించారు కొందరు రైతులకు ఆధార్ ధరణి పుస్తకాలలో పేర్ల ల్లో తేడా కారణంగా రుణమాఫీ అందడంలో జాప్యం జరుగుతుందని అధికారులు ఒక మంత్రికి సూచించారు ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు . వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటికే రైతు కుటుంబ సభ్యుల సర్వే చేశారని సర్వే ప్రకారం రైతు రుణమాఫీ 2 లక్షల ఋణ మాఫీ ప్రభుత్వ నిభందనల ప్రకారం అందించాలని పేర్కొన్నారు సంగారెడ్డి జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సన్న రకం దొడ్డు రకం దాన్యం కొనుగోలు కోసం మొత్తం 211 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయునట్లు తెలిపారు. ప్రభుత్వం సూపర్ ఫైన్ వెరైటీకి క్వింటాలు రూ.2320 రూపాయలు, కామన్ వెరైటీ రకానికి రూ.2300 రూపాయలు చెల్లిస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు . సన్న రకంధాన్యం పండించే రైతులను ప్రోత్సహించేందుకు కోసం తెలంగాణా ప్రభుత్వం రూ.500 రూపాయలు బోనస్ చెల్లిస్తున్నట్లు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో దాన్యం గ్రహించుకొని తూకంలో ధరలు మోసం లేకుండా మోసం లేకుండా లబ్ధి పొందాలన్నారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించడంతోపాటు మిల్లులలో ధాన్యం దిగుమతి వేగవంతంగా పూర్తి అయ్యేలా అవసరమైన అవసరమైన హమాలీలను కోనుగోలు కేంద్రాలు, మిల్లులో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన టార్పాలి ఇల్లు తుర్పారబట్టి యంత్రాలు తేమ చూసే యంత్రాలను అందుబాటులో ఉంచాలన్నారు. రైతుల తూకంలో మోస పోకుండా ఉండేందుకు కోసం తూనికల కొలతల శాఖల అధికారులు జిల్లాలోని అన్ని ధర్మ కాంట లలో తనిఖీలు చేపట్టాలన్నారు తూకంలో ఎక్కడైనా. మోసం జరుగుతున్నట్లు అధికారులు గుర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం రవాణా లో సమస్యలు తలెత్తకుండా అవసరమైన వాహనాలను సమకూర్చుకోవాలని ప్రమాణ శాఖ అధికారులు ఆదేశించారు. రైతులకు సమస్యలు తలెత్తకుండా ధాన్యం తోకం వేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు తహసిల్దార్లు డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు జిల్లా స్థాయిలో కలెక్టర్ అదనపు కలెక్టర్ పౌరసరఫరాల శాఖ అధికారులు తరచూ కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేస్తూ కొనుగోలు కేంద్రాలలో సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని ఖాళీ సంచులు కొడత లేకుండా ముందు జాగ్రత్తగా జిల్లాకు అవసరమైన సంచులు అందుబాటులో ఉంచుకోవాలని పౌరసరఫరాల శాఖ అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ మాధురి జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ పౌరసరఫరా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కొండలరావు ఎల్ డి ఎం గోపాల్ రెడ్డి డిఆర్డిఏ పిడి జ్యోతి, సహకార శాఖ మార్కెటింగ్ శాఖ తూనికల కొలతల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి విగ్రహా ప్రతిష్టాపనలో జూపల్లి

### మంత్రి జూపల్లి మాజీఎమ్మెల్యే బీరం బిజెపి నాయకులు ఎల్లేని

**వీపనగండ్ల అక్టోబర్ 18 నవభూమి** పెంట్లవెల్లి మండలం కొండూరు గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో గురువారం పాల్గొన్న , రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు , మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు, హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని పూజ నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వాల్మీకి బోయలకు వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు, విగ్రహం ఆవిష్కరణ వచ్చిన మంత్రి జూపల్లికి, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, బిజెపి ఎల్లేని సుధాకర్ రావు కు వాల్మీకి విగ్రహ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు, కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, బీజేవైఎం జిల్లా నాయకులు, భరత్ చంద్ర ,రెడ్డి రవి , రాము వాల్మీకి బోయలు పెద్ద ఎత్తున వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు,







# ఎక్సైజ్ సీఐ బధ్యానాథ్ చౌహాన్ ఆధ్వర్యంలో గౌడ సంఘం నూతన సభ్యత్వ కార్యక్రమం



**కల్వకుర్తి,తలకొండపల్లి,(నవభూమిన్యూస్ కల్వకుర్తి ప్రతినిధి):–**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ డిపార్ట్మెంట్, ఆమనగల్ ఎక్సైజ్ %జ ×% బద్య నాథ్ చోహన్ మరియు ఎక్సైజ్ వారి టీము ఆధ్వర్యంలో రాంపూర్ గౌడ సంఘం నూతన సభ్యత కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కొత్తగా కల్లుగీత కార్మికులు సభ్యత్వం తీసుకోవడం జరిగింది అదేవిధంగా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో లైసెన్స్ కు సంబంధించిన రెన్యువల్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది ఎక్సైజ్ సిఐ,మాట్లాడుతూ ఈత చెట్లను పెంచి జీవనోపాధి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు,ఎవరైనా ఈత చెట్లను,మరియు తాటి చెట్లను నరికి వేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ టీము, మరియు రాంపూర్ గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం



**వాజేడు అక్టోబర్ 17 నవభూమి:–**మొరుమూరు గ్రామ పంచాయతీ ప్రగల్లపల్లి పాఠశాలలో 8 సంవత్సరాలు విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయుడు వాసం సుదేష్ రావు గారిని ప్రగల్లపల్లి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ తరుపున ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించే సాల్వతో సన్మానించారు.నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. ఈ సందర్బంగా మాజీ సర్పంచ్ పూసం నరేష్ మాట్లాడుతూ సుదేష్ ఉపాధ్యాయుడు చేసిన సేవలు గ్రామానికి, విద్యార్థులకు మరువలేనివని ఆయన సొంత ఊరు,మా పిల్లలు అని ఒక్కడే ఉపాధ్యాయుడుగా ఉండి చెరిగిపోలేని మంచి విద్యార్థులుగా ఎంతో మందిని ఉన్నత స్థాయికి పునాదులు వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో స్కూల్ చైర్మన్ కుంజా పూర్ణ, మాజీ చెర్మన్ పాయం రవి,పాయం ప్రసాద్, గొంది రాంబాబు, పాయం సూర్యనారాయణ ,పాయం శాంతమూర్తి,పశువుల లక్షన్,పాయం నాగార్జున్,కో రం నర్సయ్య,ఎస్కె హిమాం,తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కళాశాలలపై విద్యాధికారుల మొండి వైఖరి వీడాలి



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** విద్యా సంవత్సరం మొదలయ్యి నాలుగు నెలలు నిండిన గానీ ఇప్పటివరకు విద్యార్థులకు వారి రూల్ నంబర్స్ లను పాఠ్యపుస్తకాలు ఇంకా అందించలేరని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు షాద్ నగర్ ఏఐఎస్ఎఫ్.అధ్యక్షులు నరేష.ఘోరంగా గతంలో కన్నా ఈ విద్యా సంవత్సరం విద్యార్థి ఫీజులను ఏకంగా 500 రూపాయలు పెంచడం సరికాదన్నారు. బిఏ బీకాం బీఎస్సీ బి జెడ్ సి.గ్రూపు విద్యార్థులకు ఏకంగా ట్యూషన్ ఫీజులు,స్పెషల్ ఫీజులు,అడ్మిషన్ ఫీజులు,ఎగ్జామ్స్ ఫీజులు అని విద్యార్థుల నుండి వేలకు వేళల్లో ఫీజులు వసూలు చేయడం అన్యాయమని అన్నారు.గత సంవత్సరంలో విద్యార్థులు అప్లై చేసుకున్న స్కాలర్షిప్ బకాయిలు చెల్లించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా,ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలను నెరవేర్చకపోతే విద్యార్థి లోకంతో ఎమ్మెల్యే షాంపు ముట్టడి చేస్తామని షాద్ నగర్ ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు నరేష్ రాథోడ్ అన్నారు.

# ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

## చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** ఆది కవి మహర్షి వాల్మీకి జీవిత చరిత్ర తెలుసుకోవడం ద్వారా నేటి తరం వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు . మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని గురువారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించారు . జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ మహోన్నతమైన రామాయణ గ్రంథాన్ని అందించిన మహాకవి వాల్మీకిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దుర్గుణాలను విడనాడి, సద్గుణాలను అలవర్చుకోవాలని, సమాజ అభ్యున్నతికి పాటుపడాలని పిలుపునిచ్చారు. వాల్మీకి రచించిన రామాయణంలోని ప్రతి ఘట్టం నైతిక, సామాజిక విలువలను ఉపదేశిస్తుందని, కుటుంబ బంధాలు, సుపరిపాలన వంటి అనేకానేక అంశాలను బోధిస్తుందని గుర్తు చేశారు. మహర్షి వాల్మీకి జయంతి ఆశ్వీయుజ పౌర్ణమి రోజున నిర్వహించుకోవడం జరుగుతున్నదని తెలిపారు. మహర్షి వాల్మీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఒక కవి గా, తత్వవేత్తగా పెరుగడించారని, మహర్షి వాల్మీకిని ఆదికవిగా అభివర్ణిస్తారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,డి ఆర్ ఓ పద్మజ రాణి , జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్ , వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాటారంలో వడ్డేపల్లి రాంచందర్‌కు ఘనస్వాగతం

**కాటారం,అక్టోబర్ 17 నవభూమి ప్రతినిధి:** జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమీకృత కార్యాలయానికి విచ్చేసిన సంధర్భంగా కాటా రం మండల కేంద్రం లో బీజేపీ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. నాయకులు,కార్యకర్తలు శాలువాలతో సత్కరించారు.అనంతరం కాటా రం మండల కేంద్రంలో గల డాక్టర్.బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొన్నాడు.తదుపరి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గౌరవ వందనం స్వీకరించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే,వివిధ శాఖల అధికారులతో పాటుగా సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు,జిల్లా నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.









# ఆదికవి శ్రీ వాల్మీకి జయంతి వేడుకలోరాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

## బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ యాదవ్



**కల్వకుర్తి,అక్టోబర్ 17,నవభూమి (ప్రతినిధి):–**కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం గట్టిఇప్పల పల్లి గ్రామంలో ఆదికవి శ్రీ వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ %జూ%. శ్రీనివాస్ యాదవ్ హాజరై వాల్మీకి మహర్షికి పూజలు నిర్వహించారు.అనంతరం రేణురెడ్డి,మండల కృష్ణయ్య నూతనంగా ఏర్పాటు చేసిన భవాని రియల్ ఎస్టేట్స్ కార్యాలయాన్ని సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల బీ.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప్ప సర్పంచ్ స్వామి,మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్,గ్రామ బీ.ఆర్.అధ్యక్షుడు. ఎదుల రాజు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,నాయకులు మండల కృష్ణయ్య,రేణురెడ్డి,రాజేందర్, రాజశేఖర్ శెట్టి, బద్దుల అంజయ్య, కానుగుల జంగయ్య,కోలారమేష్,కిషన్,శేఖర్,అశోక్,శ్రీను,మచ్చేంధర్,అనంత రాములు,కొండల్,రాజు,రమేష్,రాఘవేందర్,జీవ,పాండు,పాల్గొన్నారు.

# కొమరం భీమ్ పోరాటం స్ఫూర్తిదాయకం

**వాజేడు అక్టోబర్ 17 నవభూమి:–** ఆదివాసీల హక్కుల కోసం జల్ జమీన్ జంగిల్ నినాదంతో నిజాం ప్రభుత్వాన్ని గడగడలాడించిన కొమరం భీమ్ 84వ వర్ధంతి వాజేడు మండల కేంద్రంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కొమరం భీమ్ విగ్రహానికి తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి సిద్ధబోయిన సర్వేశ్వరరావు, ఆదివాసి సీనియర్ నాయకులు బోధ బోయిన సురేష్, డాక్టర్ కొముర మహేందర్, ఉపాధ్యాయులు బోధ బోయిన శ్రీను, బాలాజీ, పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సిద్ధబోయిన సర్వేశ్వరరావు మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం పోరాటం చేసి అసువులు బాసిన కొమరం భీమ్ మరణం యావత్ ఆదివాసి జాతికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. కొమరం భీం లేకపోతే ఈ ప్రశ్నించే గొంతుకలేదు, పోరాటం చేసే ఉద్యమాలు లేవు,ఎదిరించే సత్తువలేదు, ఇలా ఎన్నో ప్రశ్నలకు సమాధానంగా ఉద్యమాన్ని ఉదృతం చేసి జల్ జమీన్ జంగిల్ అనే నినాదంతో నైజాం సర్కారుపై గెరిల్లా యుద్ధం ప్రకటించి పోరాటం చేసిన ఆదివాసీ యుద్ధ నౌక మన కొమరం భీమ్ అని కొనియాడారు. కొమరం భీమ ఆశయాలను భవిష్యత్ తరాలకు అందజేయాలని, ఇదే స్ఫూర్తితో ప్రతి గ్రామంలో యువతరం నడుం బిగించి ఆదివాసి హక్కులపై పోరాటం చేయాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లడి నాని బాబు, రజనీ, తదితరులు పాల్గొన్నారు.

